# గ్రూప్ - 2 కరెంట్ అఫైర్స్ స్పెషల్

## జూన్ 2011 - జూన్ 2012

### వార్తల్లోని వ్యక్తులు

- సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి.డి. దినకరన్ జూలై 29న తన పదవికి రాజీనామా చేశారు. అవినీతికి పాల్పడటం, న్యాయ వ్యవస్థ దుర్వినియోగం వంటి ఆరోపణలపై దినకరన్ అభిశంసనను ఎదుర్కొంటున్నారు. ఈయనపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తు చేయడానికి రాజ్యసభ 2010లో జస్టిస్ ఆఫ్తాబ్ ఆలం నేతృత్వంలో త్రిసభ్య కమిటీని నియమించింది.
- ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అత్యంత శక్తిమంతమైన ఫోర్బ్స్-2011 మహిళల జాబితాలో జర్మనీ చాన్సలర్ ఏంజెలా మెర్కెల్ మొదటి స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో సోనియా గాంధీ (7వ స్థానం), ఐసీఐసీఐ బ్యాంక్ సీఈఓ చందా కొచ్చర్ (43వ స్థానం)లకు చోటు దక్కింది.
- బ్రెజిల్‌లోని సావోపాలోలో నిర్వహించిన 2011 విశ్వ సుందరి పోటీల్లో అంగోలాకు చెందిన 25 ఏళ్ల లైలా లోప్స్ విశ్వసుందరి కిరీటాన్ని గెలుచుకుంది.
- భారతీయ సైన్యంలో తొలి మహిళా జవానుగా సప్పర్ శాంతి తిగ్గా ఎంపికైంది. సైన్యానికి చెందిన 969 రైల్వే ఇంజనీర్ 'రెజిమెంట్ టెరిటోరియల్ ఆర్మీ' జవానుగా తిగ్గా చేరింది. ఇద్దరు పిల్లల తల్లి అయిన తిగ్గా 1.3 మిలియన్ల మంది గల రక్షణ దళంలో మొదటి మహిళగా చేరి ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించారు. ఇంత వరకు సైన్యంలో ఆఫీసర్ స్థాయి ర్యాంకు కంటే కింది స్థాయిలో మహిళలు లేరు.
- యాపిల్ కంప్యూటర్స్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్(56) క్లోమ క్యాన్సర్‌తో అక్టోబర్ 6న కాలిఫోర్నియాలో మరణించారు. ఆయన యాపిల్ మెకింతోష్ కంప్యూటర్, ఐపాడ్, ఐఫోన్‌లకు రూపకల్పన చేశాడు. తన స్నేహితుడు స్టీవ్ వోజ్నియాక్‌తో కలిసి 1976లో స్టీవ్ యాపిల్ కంప్యూటర్స్‌ను స్థాపించాడు. 1985లో యాపిల్ నుంచి వేరుపడి నెక్స్ట్ కంప్యూటర్ సిస్టమ్‌ను నెలకొల్పాడు. 1996లో తిరిగి యాపిల్ సీఈఓగా బాధ్యతలు స్వీకరించారు. అప్పట్నుంచీ ఐపాడ్, ఐఫోన్, ఐప్యాడ్ వంటి కొత్త ఉత్పత్తులతో మార్కెట్‌ను ముంచెత్తారు. అనారోగ్యంతో గత ఆగస్టులో యాపిల్ సీఈఓ బాధ్యతల నుంచి తప్పుకున్నారు.
- కంప్యూటర్ లాంగ్వేజ్ 'సి'ని రూపొందించిన డెన్నిస్ రిట్చీ(70) న్యూయార్క్‌లో అక్టోబర్ 12న మరణించారు.

- బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్‌తో సోనీ టీవీ నిర్వహిస్తున్న కౌన్‌బనేగా కరోడ్‌పతి కార్యక్రమంలో సుశీల్ కుమార్ (బీహార్) ఐదు కోట్ల ప్రైజ్‌మనీ గెలుచుకున్నాడు. ఈ నేపథ్యంలో సుశీల్ కుమార్‌ను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రచారకర్తగా నియమించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జైరామ్ రమేష్ నవంబర్ 14న ప్రకటించారు.
- 2011 ప్రపంచ సుందరిగా వెనెజులాకు చెందిన ఇవియాన్ లునసోల్ సర్కోస్ (22) ఎంపికైంది. లండన్‌లో నవంబర్ 7న ముగిసిన పోటీలో ఇవియాన్ 61వ మిస్ వరల్డ్ విన్నర్‌గా నిలిచింది.
- ఫోర్బ్స్ పత్రిక నవంబర్ 3న ప్రకటించిన ప్రపంచ శక్తిమంతుల జాబితాలో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామాకు మొదటి స్థానం దక్కింది. రెండో స్థానంలో రష్యా ప్రధాని పుతిన్ నిలిచారు. సోనియా గాంధీ 11వ, ప్రధాని మన్మోహన్ 19వ స్థానాల్లో నిలిచారు.
- టైమ్ మ్యాగజీన్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా 'ద ప్రొటెస్టర్(నిరసనకారుడు)'ను ఎంపిక చేసింది.
- కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) చైర్మన్, ఎండీగా ఎస్. నర్సింగరావును ఫిబ్రవరి 15న కేంద్రం ఎంపిక చేసింది.
- 2012కు ప్రపంచ సంపన్నుల జాబితాలో మెక్సికోకు చెందిన టెలికాం వ్యాపారవేత్త కార్లోస్ స్లిమ్ మొదటి స్థానంలో నిలిచాడు. రెండో స్థానంలో మైక్రోసాఫ్ట్‌కు చెందిన బిల్‌గేట్స్ , మూడో స్థానంలో బెర్క్‌షైర్ హాత్‌వే సంస్థకు చెందిన వారెన్ బఫెట్ ఉన్నారు. భారతీయుల్లో అత్యంత సంపన్నుడిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ నిలిచారు.
- ప్రముఖ ఆంగ్ల పత్రిక టైమ్ ప్రచురించిన 2012 సంవత్సరపు 100 మంది ప్రభావశీలుర జాబితాలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చోటు దక్కింది. ఏప్రిల్ 18న విడుదల చేసిన ఈ జాబితాలో మమతతోపాటు భారత్ నుంచి ప్రముఖ న్యాయవాది అంజలీ గోపాలన్(స్వలింగ సంపర్కుల హక్కుల కోసం కృషి చేస్తున్నారు, నాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు)కు కూడా చోటు దక్కింది. బాస్కెట్ బాల్ క్రీడాకారుడు జెరిమిలిన్ (అమెరికా), అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, అపర కుబేరుడు వారన్ బఫెట్ ఈ జాబితాలోని ఇతర ప్రముఖులు.
- ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషన్ ప్రత్యేక రాయబారిగా హాలీవుడ్ ప్రముఖ నటి ఏంజెలీనా జోలీ నియమితులయ్యారు.